

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

సోమవారం 30, జూన్ 2025 పేజీలు - 8

గడప గడప తిరుగుతూ... సమస్యలు తెలుసుకుంటూ...

## ప్రజా క్షేత్రంలో ఎమ్మెల్యే రాజన్న

- అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందిస్తాం
- నిబద్ధతతో పనిచేసే వాళ్లకే సర్పంచిగా ఎంపీటీసీగా అవకాశం
- గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామంలో విస్తృత పర్యటన





మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా తెలుసుకోవడానికి ఉదయాన్నే గ్రామాలలో పర్యటిస్తున్నారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ఆదివారం మునుగోడు నియోజకవర్గంలోని నూతనంగా ఏర్పడ్డ గట్టుప్పల్ మండల పరిధిలోని అంతంపేట గ్రామంలో అన్ని వీధులు కలియతిరిగారు. ఇప్పటికే మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. మొదటి జాబితాలో ఇందిరమ్మ ఇల్లులు రాని అర్హులైన నిరుపేదలకు రెండవ జాబితాలో ఇల్లు ఇప్పించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. కాయ కష్టం చేసుకుంటూ గుడిసెలో జీవిస్తున్న రాములు ఇంటికి వెళ్లి పరిశీలించారు. రాములుకు ఇల్లు కట్టిస్తానని మాటిచ్చారు. ప్రభుత్వం తరఫున ఇచ్చే ఐదు లక్షలతో పాటు ఇల్లు పూర్తి అవ్వడానికి మిగిలిన ఆర్థిక సాయం చేసి ఇంటిని నిలబెడతానని అన్నారు. వీధుల గుండా తిరుగుతున్న సందర్భంలో కరెంటు లూజు లైన్స్, గృహాల మీదుగా వెళ్తున్న 11 కేవి కరెంటు లైన్ లను వెంటనే తొలగించాలని విద్యుత్ ఏఈని ఆదేశించారు. అంతంపేట నుండి దేవు లతండా, రాజ్యతండాకు కొత్తగా నిర్మిస్తున్న రోడ్డును పరిశీలించారు. అంతంపేట నుండి నామాపురం గ్రామానికి వెళ్లే రోడ్డును పరిశీలించారు. నిత్యం ప్రజల్లో ఉంటూ మిగతా 3లో

## ప్రధాన కార్యాలయం నందు ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం

### ఈవో ఎస్.వెంకట్రావు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆదివారం కార్యనిర్వాహణాధికారి ఎస్.వెంకట్రావు ఐఏఎస్ ప్రధాన కార్యాలయం నందు ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఇట్టి సమావేశంలో కొండపైన గల సెక్యూరిటీ, సిసి కెమెరాల మానిటరింగ్ సిస్టమ్ వాటి పనితీరును మెరుగుపరుచుటకు గాను అధికారులను ఆదేశించడమైనది. భవిష్యత్తులో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎస్.పి.ఎఫ్., హొంగార్డ్ సిబ్బంది సంఖ్యను పెంచుచూ, ఆలయ భద్రతను కట్టుదిట్టము చేయుటకు ఆదేశించినారు. ఆలయ భద్రత దృష్ట్యా ఆలయ పరిసర ప్రాంతములలో ఆధునిక సాఫ్ట్వేర్ సిసి కెమెరాలను ఆధనముగా ఏర్పాటు చేయుచూ, భద్రత పర్యవేక్షణ కోసం తగు చర్యగైకొనుటకు గాను సంబంధిత అధికారులకు సూచించినారు.

**వన మహోత్సవం :** దేవస్థానం ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు యంత్రాంగం సన్నద్ధం అవుతుంది. ఇందులో భాగంగా ఆదివారం ఆలయ ఈవో ఐఏఎస్ వెంకట్రావు నేతృత్వంలో ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. దేవస్థానం పరిధిలోని ఐదు ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించారు. జూలై నెలలో నిర్వహించే ఈ వన మహోత్సవ కార్యక్రమానికి అవసరమయ్యే మొక్కలను సమకూర్చుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.

**వాహన పూజల స్థలం** శ్రీ స్వామివారి దర్శనార్థమై విచ్చేయు భక్తుల వాహన పూజ సులభంగా చేసుకొనుటకు కొండ కింద గల ఘాట్ రోడ్డు-2 సర్కిల్ పక్కన గల స్థలంలో ఏర్పాటుకు ఆదేశించినారు.

## అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవం



**భువనగిరి జిల్లా బ్యూరో**

కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన మిగతా 3లో

## సిసి రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని ఉత్తమ్ పద్మావతి నగర్‌లో ఎస్‌డిఎఫ్ నిధులు ఆరు లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ఆదివారం ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోదాడ మున్సిపాలిటీ రోజు రోజుకు అభివృద్ధి చెందుతుందని, అందుకు అనుగుణంగా ప్రతి వీధిలో సిమెంట్ రోడ్డు వేసేందుకు కృషి చేస్తానన్నారు. కోదాడ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంత్రి ఉత్తం సహకారంతో విడుదలయ్యాయని తెలిపారు. అనంతరం కాలనీలో ఉన్న ఉత్తం పద్మావతి పార్కును, డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. పార్క్ అభివృద్ధికి కావలసిన అన్ని వసతులను కల్పిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలికేట్ మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవెల్లి బాల్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు సుందరి వెంకటేశ్వర్లు, తుమాటి నాగిరెడ్డి, ధావల్, ఉత్తం పద్మావతి కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### గూడులేని నిరుపేదరాలికి ఆర్థిక సాయం చేసి

# మానవత్వం చాటుకున్న డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన నిరుపేదరాలైన రావుల వెంకటమ్మ ఉండటానికి గూడు లేకుండా చాలా ఇబ్బందులు పడుతున్నదనీ స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామానికి చెందిన ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన ఆదివారం గ్రామానికి వెళ్ళి నిరుపేదరాలు అయిన ఆమెకు ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసి, తన వంతుగా ఇంటి నిర్మాణం కోసం 40 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. నిరుపేదల పట్ల మానవత్వంతో వ్యవహరిస్తూ ఆర్థిక సహాయం చేస్తున్న డిసిసిబి చైర్మన్‌ను పలువురు నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా గూడు నిర్మాణం కోసం ఆర్థిక సహాయం చేసిన చైర్మన్‌కు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పగిళ్ల బిక్షం, గ్రామ పంచాయతీ కార్యదర్శి మమత, మాజీ ఉపసర్పంచ్ కుంభం యాదగిరి రెడ్డి, గ్రామశాఖ అద్యక్షుడు బొందు రవి, ఇరుగుదిండ్ల బిక్షం, మేక మధుసూదన్ రెడ్డి, మేక బిక్షం రెడ్డి, మేక యతీష్ రెడ్డి, అబ్బనబోయిన యాదయ్య, బొందు స్వామి, శ్రీను నరసింహ, వెంకటేశం, భీమయ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ మీటర్లను ప్రజలకు అందజేసిన ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం పిట్టలగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు యెల్లంల సంజీవ రెడ్డి సొంత నిధులతో పలు కుటుంబాలకు ఇంటి విద్యుత్ మీటర్లను ఏర్పాటు చేశారు. ఈ మిటర్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిల య్య చేతుల మీదుగా ఆ కుటుంబాలకు అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్ర తినిధులు, అధికారులు, మడలం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 4వ రోజు వారాహి అమ్మవారికి ప్రత్యేక పూజలు

### దుమ్రా వారాహి అవతారంలో అమ్మవారు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : గత 4 రోజులుగా శ్రీ వారాహి అమ్మవారి పూజలు చింతపల్లి మండల కేంద్రంతో పాటు గోడకొండ్ల గ్రామంలో వైభవంగా పూజలు నిర్వహిస్తున్నారు. చింతపల్లి సాయి సన్నిధిలో 4వ రోజు శ్రీ వారాహి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు దూమ్ర వారాహి అవతారంలో దర్శన మిచ్చారు. అదేవిధంగా గోడకొండ్ల గ్రామంలోని నాగబట్ల పవన్ కుమార్ శర్మ స్వగృహంలో అమ్మవారి పీఠం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పవన్ శర్మ మాట్లాడుతూ ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడంతో పాటు, వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు ఇస్తున్నట్లు తెలిపారు. చివరి రోజు హెూమ కార్యక్రమాలు భారీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ప్రత్యేక దర్శనాలతో పాటు, ప్రసాదం ఏర్పాటు చేస్తున్నట్లు పూజారి పవన్ శర్మ తెలిపారు.

# నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని కప్రాయపల్లి గ్రామంలో మాలలపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని మాల మహానాడు చౌటుప్పల్ డివిజన్ నాయకులు జువ్వి నరసింహ అన్నారు. కప్రాయపల్లిలో అగ్రవర్ణాల దాడిలో గాయపడ్డ సుంకరి రవిని స్వగృహంలో ఆదివారం చౌటుప్పల్ డివిజన్ మాల మహానాడు నాయకులు పరామర్శించారు. సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు జువ్వి నరసింహ మాట్లాడుతూ కప్రాయపల్లిలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన వ్యక్తులపై అధికారులకు ఫిర్యాదు చేసిన సుంకరి రవి పై కక్ష పెంచుకున్న అగ్రవర్ణ కులస్తులు కత్తులతో పొడిచి తీవ్రంగా గాయపరచడం హేయమైన చర్య అన్నారు. దాడి చేసి 15 రోజులు గడుస్తున్నా నిందితులను ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం దారుణమన్నారు. పోలీసులు నిందితులకు సహకరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయని విమర్శించారు. నిందితులను తక్షణమే అరెస్టు చేయకపోతే దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం పోలీసులను కలిసి నిందితులను వెంటనే అరెస్టు చేయాలని మలమానాడు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సంగం నర్సింగ్ రావు, జువ్వి రఘుపతి, దొడ్డి రాములు, కట్ట శంకర్, ఎన్నమల్ల నాగరాజు, జువ్వి శివ, పెరుమళ్ళ రవి, సుంకరి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ మండల నాయకులు పోవానపు యాదగిరి తండ్రి పోవానపు బాలయ్య ఇటీవల అనారోగ్యం తో బాధపడుతూ మరణించడంతో ఆదివారము వారి కుటుంబ సభ్యులను మాజీ సర్పంచ్ బండి కృష్ణ గౌడ్ పరామర్శించి రూ.5000ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు రెవెల్లి యాదగిరి, పోవానపు నర్సింహా, రెవెల్లి మహేష్ ,రెవల్లీ కృష్ణ, రెవల్లీ నరేశ్, పోవానపు నగేష్, రెవల్లీ వెంకటెస్ రెవల్లీ ప్రభాకర్, సైదుల్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, గంజాయి నిర్మూలించాలి

### - డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్

చిట్యాల, మేజర్‌న్యూస్ : యువత డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు బానిసలు కావద్దు అని డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి మల్లం మల్లేష్ అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆదివారం డివైఎఫ్‌ఐ చిట్యాల మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 17 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల లోపు యువకులు డ్రగ్స్ ఆన్‌లైన్ బెట్టింగ్లకు బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో అనేకమంది నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు లేక ప్రభుత్వాల నుండి ప్రోత్సాహం లేక కుటుంబాలు గడవక వారి జీవితాలను దిన



దిన గండంగా గడుపుతూ ఇబ్బందులు పడుతునారన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్‌ఐ మండల కార్యదర్శి వడ్డగాని మహేష్, సీనియర్ నాయకులు పంది నరేష్, డివైఎఫ్‌ఐ మండల ఉపాధ్యక్షులు అవిశెట్టి కిరణ్, మండల సహాయక కార్యదర్శి కునూరు గణేష్ నాయకులు అవిశెట్టి మహేష్, భరత్, మనోజ్, వివేక్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉబ్బపల్లి సోములు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలో గాంధీనగర్ కాలనీకి చెందిన సీనియర్ నాయకులు ఉబ్బపల్లి సోములు చిరస్మరణీయుడని మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు కొనియాడారు. ఉబ్బపల్లి సోములు కాంస్య విగ్రహావిష్కరణ మహెూత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గాంధీనగర్ అభివృద్ధి కోసం ఉబ్బపల్లి సోములు ఎంతో కృషి చేశారని భాస్కర్ రావు కితాబిచ్చారు. కార్యక్రమంలో చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, యెడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నభీమోజు నాగార్జున చారి, మాగ్ధూమ్ పాషా, మట్టపల్లి సైదయ్య యాదవ్, తిరునగరు భార్గవ్, ఎండీ ఇలియాస్ ఖాన్, మెరుగు రోశయ్య, మాజీద్, పగిడి రామలింగయ్య యాదవ్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, కోల రామస్వామి, దైద వెంకటేష్, ప్రసాద్, తీరాం దాసు విష్ణు, దైద సోమసుందర్, చందు యాదవ్,పెద్ది శ్రీనివాస్ గౌడ్, మాలావత్ రవీందర్ నాయక్, డీవీపీ సుబ్బా రావు, కృష్ణ, ఎర్ర శ్రీను, కొర్రపీడత లింగా రాజు, బంటు రాము, నాగేందర్, కుటుంబ సభ్యులు ఉబ్బపల్లి వెంకన్న, ఉబ్బపల్లి మధుసూదన్ రావు, షేక్ ఫయాజ్, కరీం, జానీబీ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

### సీఐటీయూ

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : జులై 9న జరిగే కార్మికుల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి కోరారు. ఆదివారం స్థానిక ఎఫ్సీఐ వద్ద సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె కరపత్రాలతో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని తూట్లు పొడిచేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. కార్మికుల 26 చట్టాలను రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్ కోడులను అమలు చేస్తుందని విమర్శించారు. కొత్త చట్టాల వల్ల కార్మికులు శ్రమదోపిడికి గురవుతారని శ్రమకు తగ్గ వేతనం అందదని, కార్మికుల సంక్షేమం కనుమరుగు అవుతుందన్నారు. భవిష్యత్తులో కార్మికులకు పని దొరకకుండా పోతుందని దానివల్ల వారి కుటుంబాలు వీధిన పడే అవకాశం ఉందన్నారు. కొత్తగా అమలు చేస్తున్న లేబర్ కోడులను రద్దు చేయాలని అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆ రోజున కార్మికులు తమ పనులను బంద్ చేసి సమ్మెలో పాల్గొని స్తంభింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ నాయకులు అంజన్ రావు బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మహా న్యూస్ ప్రధాన కార్యాలయం పై బిఆర్ఎస్ కార్యకర్తల దాడిని ఖండిస్తూ నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సాగర్ రోడ్ లోని మహాత్మా గాంధీ విగ్రహం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. మీడియాపై జరుగుతున్న దాడులను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలంటూ, పత్రికా స్వేచ్ఛను కాపాడాలంటూ నినాదాలు చేస్తూ జర్నలిస్టులు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. మహానగరంలో నడిబొడ్డున మహా న్యూస్ కార్యాలయం పై దాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ డీఎస్పీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ ఫోర్త్ ఎస్టేట్‌గా ఉన్న మీడియాపై అనేకచోట్ల జరుగుతున్న దాడులను ఖండించాలన్నారు.మహా న్యూస్ కార్యాలయం పై రాళ్లు, ఇనప రాడ్లు, కర్రలు ధరించి మూకుమ్మడిగా దాడి చేయడం, సిబ్బందిపై దౌర్జన్యానికి పాల్పడడం హేయమైన చర్య అన్నారు.ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛ అణచివేసే ఇలాంటి సంఘటనలను పునరావృతం కాకుండా ప్రభుత్వం జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో మీడియా పాత్ర లేకుండా ముందుకు పోలేమని అనేక సందర్భాలలో బారాస అధినేత ప్రకటించిన సందర్భాలు ఉన్నాయని.. తిరిగి ఉద్యమ పార్టీగా చెప్పుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు నిజాలను జీర్ణించుకోలేక మీడియాపై దాడులకు పాల్పడడం దుర్మార్గమైన చర్యఅని అన్నారు.దాడులకు పాల్పడిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించాలి

## - బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్



రాజపేట, మేజర్‌న్యూస్ : గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. బీజేపీ రాజపేట మండల అధ్యక్షుడు మేకల రమేష్ అధ్యక్షతన రాజాపేటలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులు సిద్ధంగా ఉండాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు ఆవాస్ యోజన, పి.ఎం కిసాన్, రైతులకు ఎరువులపై సబ్సిడీ, వడ్ల కొనుగోలు, ఉపాధి హామీ, గ్రామాల్లో సీసీ రోడ్లు, డంపింగ్ యార్డ్స్, స్మశాన వాటికలు, విశ్వకర్మ, ముద్ర రుణాలు వంటి సంక్షేమ పథకాలు గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించి ఓట్లు అడగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని తిప్పి కొట్టాలన్నారు. బూత్ స్థాయిలో పార్టీని బలం బలోపేతం చేసి, గ్రామాల్లో సమస్యలు గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు, బింగి శ్రీనివాస్, మెండు భగవాన్ రెడ్డి, గాండ్ల నర్సింగరావు, కాకల్లా నవీన్, బీజేపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆర్కె ఆసుపత్రి ఆధ్వర్యంలో పల్లె పల్లెకి వైద్యం

## - డాక్టర్ చావా రాజ్ కుమార్

*భువనగిరి జిల్లా బ్యూరో*



ఉచిత మెగా వైద్య శిబిరం భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కె హాస్పిటల్ చాలా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పల్లె పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా 121వ ఉచిత మెగా వైద్య శిబిరం తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామం నందు నిర్వహించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నందు శ్రీ ఆర్కె హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్ జనరల్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్, డాక్టర్ చావా అసలేష డెంటిస్ట్, డాక్టర్ శ్రీనాథ్, స్కిన్ స్పెషలిస్ట్ రఘువీర్ డైరెక్టర్ రుద్ర స్కిన్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమాకు బిపి షుగర్ బిఎండి పరీక్షలు నిర్వహించి డాక్టర్ల సలహా మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 150 మందికి పైగా ఉచితంగా పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు మందులను పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు వివిధ కారణాలవల్ల ఆసుపత్రికి వెళ్లి వైద్యం తీసుకోవడం నిర్లక్ష్యం చేస్తున్నారని కనీసం వారి వద్దకే డాక్టర్లు వచ్చి వారికి అవసరమా గొప్ప పరీక్షలు నిర్వహించినప్పుడు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వారి ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా డాక్టర్ గారు గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా తమ గ్రామానికి విచ్చేసి గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేసి వారికి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించినందుకు డాక్టర్ల బృందాన్ని మరియు సిబ్బందిని గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజా క్షేత్రంలో ఎమ్మెల్యే రాజన్న

*(మొదటిపేజీ తరువాయి)*

ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల పట్ల నిబద్ధతతో పనిచేసే వాళ్లే సర్పంచులుగా ఎంపీటీసీలుగా పోటీ చేయాలని, ప్రజలు కూడా అటువంటి వాళ్ళని గెలిపించుకోవాలని సూచించారు. కొడుకుల బాగు కోసం తనకున్న ఎకరం పొలాన్ని అమ్మి ఇచ్చి ఏమీ లేకుండా ఉన్న స్థితిలో తన కొడుకులు చూసుకుంటలేరన్న సోమలింగమ్మ ఆవేదనను గడపలో కూర్చుని సావధానంగా విన్నారు. వెంటనే కొడుకుకు ఫోన్ చేసి మీ అమ్మని బాగా చూసుకోవాలన్నారు. ఆయన వెంట మునుగోడు నియోజవర్గ ముఖ్య నాయకులు కంచుకట్ల సంపత్, మాజీ జడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి, గట్టుప్పల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నామని జగన్నాథం, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రావుల రమేష్ తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవం

*(మొదటిపేజీ తరువాయి)*

నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళ భరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. అనంతరం లక్ష్మి మంటపంలో లోక క్షేమాన్ని కాంక్షిస్తూ సుదర్శన నరసింహ ఇష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమ ధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# జానపద వృత్తి కళాకారుల సమస్యల పరిష్కారంకై చలో కలెక్టరేట్

## బిబిపిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు

*భువనగిరి జిల్లా బ్యూరో*




కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసం అని పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు అన్నారు. ఆదివారం భువనగిరి మండల మహాసభ తీరందాసు గోపి మీటింగ్ హాల్ నందు ప్రజానాట్యమండలి మొదటి మండల మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముత్యాలు, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కళాకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కళాకారులను ఆదుకుంటామని హామీ ఇచ్చి నెలకు 5వేల, రూపాయలు పింఛను ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ లేనియెడల జులై ఆఖరి మాసంలో ఈ జిల్లాలో ఉన్నటువంటి జానపద వృత్తి కళాకారు కళాకారులైనటువంటి చందు, యక్షగానం, కోలాటం, బాగోతం, భజన కళాకారులకు, ప్రభుత్వం గుర్తించి కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని లేనియెడల జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ముందు కాలుకు గజ్జ కట్టి చేత డప్పు పట్టి భుజాన గొంగడి వేసి పాలకుల విధానాలను ఆటపాటల ద్వారా కళాకారులను సమీకరించి ప్రభుత్వ విధానాలను ఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ పాల్గొన్నారు. అనంతరం నూతన ప్రజానాట్యమండలి కన్వీనర్ గా బొల్లెపల్లి ప్రవీణ్ కుమార్, కో కన్వీనర్‌గా కొల్లూరు శ్రావణి, కమిటీ సభ్యులుగా బండారి మనిషా, కొన్ని గణేష్, రాజబోయిన రవి, రాజు పాశం శ్రీను ఎన్నికైనారు.

# మహిళా కాంగ్రెస్ నాయకురాలు నాగమ్మను పరామర్శించిన ఎమ్మెల్యే

నందికొండ, మేజర్‌న్యూస్ : గుండె శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలుసుకుని నాగార్జునసాగర్ టౌన్ కాంగ్రెస్ నాయకులను నాగమ్మ ఇంటికి పంపించి, వారి ద్వారా ఫోన్లో పరామర్శించి నాగమ్మ యొక్క యోగ క్షేమాలు అడిగి ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి తెలుసుకున్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ నాగమ్మ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ల అరెస్టు

## నాలుగు మోటర్ సైకిల్, 13,500 నగదు స్వాధీనం

## పత్తాలపై, గంజాయి పై ఉక్కు పాదం

## చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి

చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఆదివారం పోలేపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు చింతపల్లి ఎస్ఐ తన సిబ్బందితో రైడ్ చేయగా నలుగురు వ్యక్తులు పట్టుబడి చేసినారు. ఇద్దరు వ్యక్తులు పరారి, వారి వద్ద నుండి నాలుగు మోటార్ సైకిల్, నాలుగు సెల్ ఫోన్లు, 13500 రూపాయల నగదు స్వాధీనం చేసుకుని అట్టి వ్యక్తులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు. పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ జీవితం నేటి తరానికి ఆదర్శం

## – సిఐ చరమందరాజు



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : తొలి బహుజన పోరాట యోధులు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ జీవితం నేటి తరానికి ఆదర్శమని హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు అన్నారు. ఆదివారం మండలంలోని పొనుగోడు గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న చరమందరాజు పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాచరిక వ్యవస్థలో జమీందార్ జాగీర్దార్ ఆగడాలను సహించలేక ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చు అని నిరూపించిన యోధుడు పాపన్న మహారాజ్ అని కొనియాడారు. చాకలి, మంగలి,కుమ్మరి, దూదేకుల ఇలా బహుజనులను ఏకంచేసి మొగల్‌చక్రవర్తి ఔరంగ జేబును పరిగెత్తించి గోల్కొండ ఖిల్లాను ఏడు నెలలు పాలించిన సాహసవీరుడు సర్వాయి పాపన్న మహారాజ్ అన్నారు. 12వేల మంది సైన్యంతో గెరిల్లా యుద్ధ నైపుణ్యంతో భువనగిరి కోటను కేంద్రంగా చేసుకుని 30 సంవత్సరాలు పాలించిన బహుజన చక్రవర్తి చత్రపతి శివాజీ మహారాజ్ సమకాలికుడు అని కొనియాడారు. భారతదేశ చరిత్రలో బహుజన వీరునికి దక్కాల్సిన గౌరవం దక్కలేదని కానీ లండన్ మ్యూజియంలో బహుజన చక్రర్తి సర్ధార్‌సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ పేరు సజీవ సాక్ష్యంగా నిలిచిందన్నారు. నేటి యువత పట్టుదలతో కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధించవచ్చు అని, పాపన్నగౌడ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పాపన్నగౌడ్ విగ్రహం ఏర్పాటుకు ఆకుంఠిత దీక్షతో పనిచేసిన యువ కులను అభినందించారు. పలువురు యువకులు సిఐ చర మందరాజు, ఎస్‌ఐ నరేష్‌లను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్‌ఐ చలికంటి నరేష్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు అనంతు కరుణాకర్‌గౌడ్, బత్తిని ధర్మయ్యగౌడ్, చామకూరి గురుస్వామిగౌడ్, నేలపట్ల వెంకటేశ్వర్లుగౌడ్, అనంతు చంద్రయ్యగౌడ్, చామకూరి అంజిగౌడ్, అనంతు వీరబాబుగౌడ్, మండవ సైదులు, రాయికింది వెంకన్న, బత్తిని శివ, పోలంలపల్లి అంజి, మెల్పు ఉపేందర్, మండవ రవికుమార్, అనంతు భిక్షం, తిరపయ్య, బత్తిని గురుస్వామి, చామకూరి మహేష్, పోలంపల్లి హుస్సేన్, చామకూరి వెంకటప్పయ్య, నేలపట్ల సైదులు పాల్గొన్నారు.

### ఆలేరు మండలం, గుండ్లగూడెం గ్రామంలో

# పలు కుటుంబాలను పరామర్శించిన గొంగిడి మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆదివారం గుండ్లగూడెం గ్రామంలో చెక్కిళ్ళ రమేష్ డెకరేషన్ ఈ మధ్యకాలంలో తాటి చెట్టు నుంచి జారి కింద పడడం వలన చేయికి ప్యాక్చర్ కాగ వీరిని పరామర్శించారు. గత కొన్ని రోజుల క్రితం ప్రమాద వశాత్తు గాయపడిన కేతావత్ రాకేష్ నాయక్‌ని శివలాల్ తండాలో వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ఇరువురి కుటుం బాలకు 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అంద జేసిన మాజీ డిసిసిబి చైర్మన్, మాజీ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగి డి మహేందర్ రెడ్డి వారి వెంట గుండ్లగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు గంపల విజయ్, మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి మహేం దర్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు, పాల సంఘం చైర్మన్, యువజన నాయకులు మాజీ వార్డ్ నెంబర్లు, ఉప సర్పంచ్లు పాల్గొన్నారు.

### మిర్యాలగూడలో ప్రైవేట్ పాఠశాలలో

# అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల అధిక ఫీజుల దోపిడీని తక్షణమే అరికట్టాలని ఆదివారం హైదరాబాదులో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలస్‌ని ప్రత్యేకంగా కలిసి బీసీ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మరియు బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోకులు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల కార్నర్ స్టోన్, సంస్కృతి విద్యాలయం యాజమా న్యాలు విద్య హక్కు చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తూ ఎల్కేజీ విద్యార్థికి సైతం సంవత్సరానికి సుమారు 85,000 రూపాయల ఫీజు,అడ్మిషన్ ఫీజు 10,000 రూపాయలు తీసుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులను జలగల్లా పట్టిపీడిస్తు న్నారని ఆరోపించారు. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు స్కూలు ఆవరణలోనే పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాము, షూస్, బెల్టు, టై అధిక ధరలకు విక్రయిస్తున్నారని విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోకుండా నిద్ర అవస్థలో, మొద్దు నిద్రలో విద్యాశాఖ అధికారులు ఉండటం సిగ్గుచేటని అన్నారు. ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు తరగతుల వారీగా తీసుకుంటున్న ఫీజుల వివరాలను తక్షణమే నోటీస్ బోర్డులో ఉంచే విధంగా చర్యలు తీసుకొని ఫీజుల నియంత్రణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలస్‌కి ఫిర్యాదు చేయగా కమిషనర్ స్పందించి రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియం త్రణ చట్టం అమలు గురించి తీవ్రంగా పరిశీలిస్తుందని త్వరలోనే ఆ కల సాకారం అవుతుందని అన్నారని బీసీ విద్యార్థి సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, శ్రీనివాస్, రాజు, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు తరలిన నాయకులు



కొండమల్లేపల్లి రూరల్, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల కేంద్రం నుండి దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్నటువంటి మున్నూరు కాపు కులస్తుల మండల అధ్యక్షులు ఆదివారం రోజున హైదరాబాద్ లో జరగబోయే మున్నూరు కాపుల రాష్ట్ర స్థాయి అధ్యక్షుల ఎలక్షన్ ప్రక్రియలో పాల్గొని ఓటింగ్ వేయడానికి మున్నూరు కాపు నియోజకవర్గం కో-ఆర్డినేటర్ కోట్ల జగదీశ్ పటేల్ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. మున్నూరు కాపులంతా ఏకమై ఒక్క తాటి పై నిలబడి తెలంగాణ ప్రభుత్వం నుండి తమకు కావలసిన హక్కులను పొందడానికి శ్రమిస్తామని,కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వివిధ రకాల రుణాలను పొందడానికి కావలసిన నిధులను మంజూరు చేసే విధంగా జిల్లా, రాష్ట్ర అధ్యక్షుల పోరాటానికి తమ మద్దతు తెలుపుతామణి అందుకు సమర్థ వంతమైన నాయకుడిని అధ్యక్షులుగా ఎన్నుకోవటానికి నిర్వహించబోయే ఓటింగ్‌లో పాల్గొనడానికి వెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివధ మండలాల అధ్యక్షులు ఆమనగంటి కృష్ణ, బోయినపల్లి రాజు, లోకసాని నరేందర్, గోపర్ల శ్రీనయ్య, పాల్వాయి నిరంజన్, కోట్ల కృష్ణ, పెద్దిశెట్టి సుధాకర్, పన్నాల శ్రీనయ్య, కోట్ల జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

### మాసాయిపేట పాల ఉత్పత్తి దార్ల సహాయ సహకార సంఘం

# చైర్మన్‌గా ఎర్రగుంట కిష్టయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : కిసాన్ మాసాయిపేట పాల ఉత్పత్తి దార్ల సహాయ సహకార సంఘం మాసాయిపేట గ్రామంలో చైర్మన్ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. చైర్మన్గా ఎర్రగుంట కిష్టయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. డైరెక్టర్లు పో రెడ్డి కేశవరెడ్డి, హనుమంత రెడ్డి, మాజీ చైర్మన్లు ఒంటరి ఇంద్రసేనారెడ్డి, గొట్టిపర్తి మల్లేషా పాల్గొని ఎన్నికల అధికారి బండకింది కృష్ణ గౌడ్ ఎన్నికలు నిర్వహించినారు. చైర్మన్గా అధికారికంగా ప్రకటించినారు.

# సాధువెల్లి పాల సొసైటీ చైర్మన్‌గా డొంకెన నర్సింహులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సాధువెల్లి మదర్ డైరీ పాల ఉత్పత్తి దారుల పరస్పర సహకార సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించరు. చైర్మన్‌గా డొంకెన నర్సింహులును 3వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా దయ్యాల రాములు, ఇంజ అశోక్, జలిగం వెంకట్ నర్సును ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ నర్సింహులు మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అయ్యాలం, లక్ష్మయ్య, వెంకట్ రెడ్డి, అంజయ్య, ఇంజ శ్రీను, నరసయ్య, పాడి రైతులు పాల్గొన్నారు.

# శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయాన్ని దర్శించండి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి క్షేత్రంలో దర్శించదగిన ముఖ్య ఆలయాలలో శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయం చాలా ప్రముఖమైనదిగా చెప్పవచ్చు. ఎందు కంటే ఈ ఆలయాన్ని దర్శించిన భక్తులు మానసిక ప్రశాంతతతో పాటు, తాము కోరిన కోర్కెలు తీరిన ట్లుగా చెబుతున్నారు. విగ్రహ విషయానికి వస్తే నాగా ర్జునసాగర్ దగ్గర దుర్గి గ్రామంలో తయారు చేయబడినది. ఈ సరస్వతీ విగ్రహం ప్రత్యేకమైనదిగా 25 సంవత్సరాల నాడు తయారు చేయబడినది. ఇంటిలోనే పూజించటం జరిగినది విగ్రహంలో నేనున్నానని అమ్మ మహిమ చూపడం జరిగినది. ఐదు సంవత్సరాలు క్రితం విగ్రహ ప్రతిష్ట జరిగినది. ఎంతో శక్తివంతమైన యంత్ర బలాలతో స్థాపించ బడినది. అమ్మవారి ప్రత్యేకత అక్కడకు వెళ్లి దర్శించిన వారికి తెలుస్తుంది. పిల్లలకు అక్షరాభ్యాసములు జరుగుతు న్నాయి. పెద్దలు, చిన్నపిల్లలను, చదువుకునే పిల్లల ను తీసుకువెళ్లి శ్రీ వాగ్దేవి వైభవాన్ని కళ్లారా వీక్షిం చండి. ఈ ఆలయం పాత గుట్ట రోడ్డు శిరిడి సాయి మందిరంలో ఉన్నది. తీర్థయాత్రలు చేసేవారు అమ్మ వారిని ఒకసారి అయినా దర్శించుకోండి. శ్రీ జ్ఞాన సరస్వతి దేవి సాక్షాత్తు దివి నుండి భువికి దిగి వచ్చి నట్లుగా ఉంటుంది. అమ్మ గురించి ఎంత చెప్పినా తక్కువే గొప్ప ఆధ్యాత్మిక నిలయంగా భావించవచ్చు అని విగ్రహ దాత హైదరాబాద్ వాస్తవ్యులు బాలా త్రిపుర సుందరి చెబుతున్నారు. అమ్మవారికి యాదగి రిగుట్ట వాస్తవ్యులు బంగారు ముక్కు పుడక సమర్పిం చినారు. వివరముల కొరకు గూగుల్ మ్యాప్‌లో సరస్వతి ఆలయం యాదాద్రి అని చెక్ చేయండి.

# జూలై 7న ఊరూరా ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేయాలి

## - నల్ల చంద్ర స్వామి మాదిగ



***భువనగిరి జిల్లా బ్యూరో***

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్య క్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ చేసిన 30ఏళ్ల పోరాటం విజయం సాధించిందని, ఈ సందర్భంగా జులై 7న రాబోతున్న రాబోతున్న ఎమ్మార్పీ ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా చేసుకొని ఊరూరా పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ జెండాలను ఎగుర వేసి ప్రతి గ్రామంలో సంబరాలు నిర్వహించుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్ (ఎం) మండలం సింగారం గ్రామంలో మాదిగ కులస్తులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి గ్రామ శాఖ అధ్యక్షులు మందుల కృష్ణ మాదిగ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ ఆత్మగౌరవ పథాక మంద కృష్ణ మాదిగ ముప్పై ఏండ్లు అలుపెరుగని పోరాటంలో" న్యాయం, ధర్మం మాదిగల పక్షాన ఉన్నది కనుకనే ఎస్సీ వర్గీకరణ పోరాటం విజయం సాధించిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగలకు సంక్రమించిన 9% రిజర్వేషన్లను ఉపయోగించుకొని విద్యా ఉద్యోగ రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని చోట్ల ఎస్సీ వర్గీకరణ ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వకుండా మాదిగలను ఇబ్బందులకు గురి చేస్తోందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టం ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణను ప్రతి శాఖ అమలు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూలై 7న ప్రతి గ్రామంలో దండోరా జెండాను ఆవిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, మండల సీనియర్ నాయకులు మందుల లింగ స్వామి మాదిగ, మందుల విజయ్ మాదిగ, గట్టు రాములు మాదిగ,మందుల ఇసాక్ మాదిగ, మందుల కృష్ణ మాదిగ, ఉద్యోగ సంఘం నాయకులు ఆడెపు భిక్షపతి మాదిగ, మహిపాల్ మాదిగ, కరుణాకర్ మాదిగ, లక్ష్మయ్య మాదిగ, దినేష్ మాదిగ, దుర్గ ప్రసాద్ మాదిగ, వీరయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

## - బర్రె జహంగీర్



***భువనగిరి జిల్లా బ్యూరో***

పెట్టుబడి సాయంతో రైతుల్లో ఆనందం ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న ఏక కాలంగా రెండు లక్షల రైతుల రుణమాఫీ చేసిన కాంగ్రెస్‌కు కృతజ్ఞతలు. రైతులతో మాట్లాడుతూ సమస్యలు తెలుసుకున్న బర్రె జహం గీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పంటల సాగు కోసం రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సాయం నగదు విడుదల చేయడం పట్ల రైతుల్లో ఆనందం నెలకొందని బర్రె జహంగీర్ భువనగిరి మున్సిపల్ చైర్మన్ అన్నారు. ఆదివారం ఆయన రైతులతో కలిసి వారి సమస్యలు, పెట్టుబడి సాయం అందిందా లేదా అంటూ ఆర తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తెలంగాణ వ్యాప్తంగా 9 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు ప్రతి ఒక్క రైతుకు సుమారు 15 ఎకరాలకు వరకు అందినట్లు ఆయన అన్నారు. కొంత మంది రైతుల అకౌంట్లు మారటంతో పాటు ఆధార్ కార్డు పేర్లు తప్పులు దొర్లటం లాంటి సమస్యలతో పెట్టుబడి సాయం జమ కాలేదని. వీటిని సరిచేసే పనిలో అధికార యంత్రాంగం నిమగ్నమైందని. వీరికి సైతం వానాకాలం సాగు ప్రారంభంలోనే ప్రభుత్వం రైతు భరోసా నిధులు ఖాతాల్లో జమ చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని. ఎకరాకు రూ.12 వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు పెద్దబడి సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించందని మరియు ఏక కాలంగా రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులు ఉన్న ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రుణ మాఫీ చేసిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమ లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తుందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు కూలీలు, మాజీ కౌన్సిలర్ బళ్లెం శ్రీరాములు, కుర్మ సుధాకర్, ఏడబోయిన అరుణ్, తోట కార్తీక్, లోకదాస్ స్వామి, ఏడవెల్లి శ్రీను, మద్యల కరుణ, లోకదాస్ భాగ్య పాల్గొన్నారు.

# ఒకే కుటుంబంలో ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులు



చిలుకూరు, మేజర్‌న్యూస్ : చిలుకూరు గ్రామానికి చెందిన బోటు రామయ్య రమణ దంపతులకు ముగ్గురు సంతానం వారిలో బోటు నాగలక్ష్మి డీఎస్సీలో ర్యాంక్ సాధించి ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. ఇద్దరు కుమారులు బోటు మహేష్ యాదవ్, నరేష్‌లు గ్రూప్-4లో ర్యాంకు సాధించి ప్రభుత్వ ఉద్యోగాలను సాధించారు. ఒకే కుటుంబంలో ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి నందుకు ఆ దంపతులను గంగమ్మ గుడి ఆలయ కమిటీ అధ్యక్షులు పుట్టపాక సత్యనారాయణ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు యాదవ కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. ప్రతి ఒక్క విద్యార్థి వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్న స్థాయికి ఎదగాలని ఆయన కోరారు.

# ఆలయంలో నిత్యారాధనలు

## నరసన్న ఆలయానికి పోటెత్తిన భక్తజనం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఆదివారంయాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. దీనితో స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు రెండు గంటలు, ప్రత్యేక దర్శనానికి దాదాపు గంట సమయం పడుతుంది. ఆలయంలో స్వామి వారి అభిషేక పూజల్లో, నిత్యకల్యాణంలో భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ప్రసాద విక్రయ శాల, సత్యనారాయణ స్వామి వ్రత మండపం,కొండక్రింద విష్ణుపుష్కరణి,కారు పార్కింగ్, బస్టాండ్‌లో భక్తుల సందడి నెలకొంది.

# స్వామివారిని దర్శించుకున్న ఐఏఎస్

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న యోగితా రాణా (సెక్రటరీ స్కూల్ ఎడ్యుకేషన్) తెలంగాణ వీరికి కార్యనిర్వాహణాధికారి వెంకట్రావ్ ఐఏఎస్ ఆధ్వర్యంలో దర్శన ఏర్పాట్లు గావింపబడినది. వేద మండపంలో, వేద పండితులు, వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా డీఈఓ డి.భాస్కర్ శర్మ స్వామి వారి లడ్డు ప్రసాదం అందజేశారు.

